

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 21, నవంబర్ 2025 పేజీలు:4

## తొర్రూరు పరిధిలో గ్రామీణ రవాణా వ్యవస్థ

# బలోపేతం..

- తొర్రూరు మండలంలో మూడు కీలక వంతెనలకు శంకుస్థాపన
- పర్యాటక ఆకర్షణగా రూపుదిద్దుకుంటున్న తొర్రూరు మినీ ట్యాంక్ బండ్
- ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి సంయుక్తంగా పునాది

పూర్తి కథనం 2లో..



# రైతులను ఇబ్బంది పెట్టొద్దు

- కొనుగోలు కేంద్రంలో వడ్లు కొన్న వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుకు రసీదు ఇవ్వాలి
- వడ్లు 17శాతం తేమ ఉంటే కొనుగోలు చేయాల్సిందే
- గత సీజన్‌లో ఇచ్చిన వడ్లను త్వరగా మిల్లింగ్ చేసి ఎఫ్‌సిఐకి అప్పగించాలి
- ఇందిరా మహిళాశక్తి చీరను 18 సంవత్సరాలు దాటిన మహిళలకు అందేలా చూడాలి
- రాష్ట్ర ఆబ్కారి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 20:

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా త్వరగా కొనుగోలు చేసి వెంటనే డబ్బులు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను మిగతా 2లో..







# తొర్రూరు పరిధిలో గ్రామీణ రవాణా వ్యవస్థ బలోపేతం

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-నవంబర్ 20:



తొర్రూరు పరిధిలో గ్రామీణ రవాణా వ్యవస్థను బలోపేతం చేసి, ప్రజలకు మెరుగైన ప్రయాణ సదుపా యాలను అందించడానికి ప్రభుత్వం చేపట్టిన పిఎం జిఎస్ వై పథకం కింద మొత్తం రూ.18 కోట్లకు పైగా విలువైన వంతెన నిర్మాణాలకు ఈరోజు శంకుస్థాపనలు ఘనంగా జరిగాయి. చెర్లపాలెం మరియు కంటాయపాలెం గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమా లకు వరంగల్ ఎంపీ కడియం కావ్య, పాలకుర్తి ఎమ్మె ల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## చెర్లపాలెంలో మూడు కీలక వంతెనలకు రూ.9.32 కోట్లు..

చెర్లపాలెం గ్రామంలో గ్రామీణ రవాణా సమస్యల ను శాశ్వతంగా పరిష్కరించడానికి మూడు ప్రధాన వంతెనలకు పునాది వేశారు. గోపాలగిరి – చెర్లపాలెం వంతెన అంచనా వ్యయం రూ. 2.37 కోట్లు. వర్షాకాలంలో తెగిపోయే రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం. చెర్లపాలెం-తొర్రూరు పిడబ్ల్యుడి రోడ్ వంతెన అంచనా వ్యయం రూ.2.50 కోట్లు. విద్య, వ్యవసాయం, అత్యవసర రవాణాకు అనుసంధానం మెరుగుదల. బంగారు చెలిమి తండా.. అమర్‌సింగ్ తండా వంతెన అంచనా వ్యయం రూ.4.45 కోట్లు. గిరిజన తండాల మధ్య అనుసంధానాన్ని పెంచే కీలక ప్రాజెక్ట్. కంటాయపాలెంలో రూ. 9.07 కోట్ల వంతెన నిర్మాణానికి శంకుస్థాపన. కంటాయపాలెం గ్రామంలో PMGSY పథకం కింద మరో రూ.9.07 కోట్ల విలువైన వంతెన నిర్మాణానికి ఎంపీ, ఎమ్మెల్యేలు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కలిసి పునాది వేశారు. ఈ వంతెన స్థానికులకు సులభమైన రవాణా సౌకర్యాలు కల్పించడంలో కీలక పాత్ర పోనుంది.



## నాయకులకు గ్రామ ప్రజల ఘనస్వాగతం..

ప్రజల సమస్యలు తెలుసుకున్న ప్రజా ప్రతినిధులు. శంకుస్థాపన అనంతరం ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులు. నాణ్యత ప్రమాణాలలో ఎలాంటి లోపాలు లేకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని వారికి ఆదేశించారు.

## అభివృద్ధి పట్ల ప్రజల్లో ఆనందం..

ఈ స్థాయిలో వంతెనల నిర్మాణం తొర్రూరు పరిధిలో మొట్టమొదటిసారి జరుగుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాలు, తండాలు అరుదైన అభివృద్ధి ప్రయోజనాలను అందుకుంటున్నాయంటూ ప్రభుత్వ నిర్ణయాలను ప్రశంసించారు.

## మినీ ట్యాంక్ బండ్ పరిశీలన..

తదుపరి తొర్రూరు పట్టణంలోని పెద్ద చెరువు వద్ద నిర్మాణం జరుగుతున్న మినీ ట్యాంక్ బండ్ పనులను ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కలిసి పరిశీలించారు. ఇంజనీరింగ్ శాఖ అధికారుల నుంచి పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్న నాయకు లు, చెరువుకు ఆకర్షణీయంగా తీరు ఇవ్వడంతో పాటు పట్టణానికి పర్యాటక అవకాశాలు పెంచేలా ఈ ప్రాజెక్టు రూపొందుతోందని తెలిపారు. నిర్మాణ పనుల వేగం, నాణ్యత, డిజైన్ అంశాలను పరిశీలించిన అనంతరం మరింత శ్రద్ధతో పనులను పూర్తి చేయాలని అధికారులు సూచించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతిని ధులు, అధికారులు, పార్టీ నాయకులు, యువజన, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెట్టొద్దు..



(మొదటి పేజీ తరువాయి)



ఆదేశించారు. గురువారం జిల్లా ఐడిఓసి మీటింగ్ హాల్‌లో స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి లతో కలిసి వరి కొనుగోలు పై ఐకెపి, సహకార సంఘం కొనుగోలు కేంద్రాల యజమానులు, రైస్ మిల్లర్లు, ఏపిఎం లతో సమీక్ష నిర్వహించారు. రైతులు వడ్లు కొనుగోలు కేంద్రానికి తెచ్చినప్పుడు 17 శాతం తేమ ఉండి తాలు, మట్టి లేకుంటే తూకం చేసి రైతుకు అక్కడే రసీదు ఇవ్వాలని సూచించారు. రైతు నుండి వడ్లు కొన్న వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రసీదు ఇవ్వాలని కోరారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు రానున్న మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను తరలించడానికి 350 లారీలు అవసరం కానుండడంతో ఆ స్థాయిలో ట్రా న్స్పోర్ట్ కాంట్రాక్టర్లు లారీలు పెట్టకపోవడం వల్ల వడ్లు సకాలంలో దించక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంచి పైన రెండు శాతం తేమ పైన మరో రెండు శాతం అదనంగా తూకం తీసుకుంటున్న మిల్లర్లు మిల్లుకు వచ్చిన ధాన్యం నుండి ఒక్క కిలో కూడా తరుగు తీయడానికి వీలులేదని హెచ్చరించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక ప్రభుత్వ అధికారి నియమించి వాట్సాప్ గ్రూప్ ద్వారా తక్షణమే సమస్యల పరిష్కా రం దిశగా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. జిల్లాలో గత ఐదేళ్ల నుండి మిల్లర్లు దాదాపు 400 కోట్ల రూపాయల ధాన్యం ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉందని వాటిని వెంటనే రికవరీ చేయాలని కలెక్టర్‌కు సూచించారు. ధాన్యం ఇవ్వని మిల్లులపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రయోగించాలని కోరారు.



## మిల్లర్లు 10 శాతం గ్యారెంటీ ఇవ్వడానికి ఇబ్బందులేంటి?

ఇతర రాష్ట్రాల్లో మిల్లర్లు 100 శాతం బ్యాంకు గ్యారంటీ ఇస్తున్నారని ఇక్కడ కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వడానికి ఇబ్బందులు ఏమున్నాయని ఎమ్మెల్యే మేఘారెడ్డి మిల్లర్లను ప్రశ్నించారు. బ్యాంకు గ్యారంటీ ఇచ్చి ధాన్యం దించుకోవాలని ఇతర జిల్లాలకు అమ్మవద్దని సూచించారు. కొనుగోలు చేసిన దొడ్డుబడ్లు వారం రోజుల నుంచి కొనుగోలు కేంద్రం నుండి తరలించడం లేదని రైతులు తన దృష్టికి తెచ్చారని వెంటనే యుద్ధ ప్రాతిపదికన మిల్లులకు తరలించాలని సూచించారు. ఇందిరమ్మ చీరలను 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి పేద మహిళలకు అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్, మార్కెట్ చైర్మన్ లు శ్రీనివాస్ గౌడ్, ప్రమోదిని, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి మండలం చేరుకున్న సిపిఐ బస్సు యాత్ర



**మిర్యాలగూడ/వేములపల్లి నవంబర్ 20(ఫోకస్ న్యూస్)**

స్వాతంత్రం కోసం పోరాటం చేయని, దేశ ద్రోహం చేసిన వారు దేశభక్తులుగా కొనియాడుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ అన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కొనసాగుతున్నప్రచార జాత గురువారం నల్లగొండ జిల్లా వేములపల్లి మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు వారిని పూలమాలలతో స్వాగతించారు. అనంతరం మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమ కాలం నుండి 100 సంవత్సరాలుగాభారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. స్వాతంత్రం కోసం ఎంతోమంది నాయకులు ప్రాణాలర్పించారన్నారు. స్వతంత్ర ఉద్యమ కాలంలో బ్రిటిష్ వారు కుట్ర కేసులు పెట్టి నిర్బంధించినప్పటికీ ఉద్యమాలకు వెనకాడ లేదన్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, ఆర్థిక అసమానతలు తొలగించాలని, వ్యవసాయ కార్మిక, యువజన సంఘాల సమస్యల పరిష్కారానికి సిపిఐ పోరాటాలు చేస్తూనే ఉందన్నారు. భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం, దున్నేవాడిదే భూమి కావాలని, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, ఆనాడు సాయిధరహితంగా పోరాటం నడిపించిన ఘనత కమ్యూనిస్టు పార్టీలదే అన్నారు. దేశంలో కుల, మత ప్రాంత విభేదాలు సృష్టించి ప్రజాసంక్షేమం పై దృష్టి సారించడం లేదన్నారు. కార్పొరేట్ శక్తులకు దాసోహమై వారికి అనుకూలంగా చట్టాలు చేస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులకు మంచి ఆదరణ ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై పోరాటం చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలైన సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎంరాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శిలు జగన్, గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, వీరస్వామి, మండల సహాయ కార్యదర్శులు గణేష్, దేవేందర్ రెడ్డి, అధ్యక్షులు జిల్లా యాదగిరి, కేఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల శ్రీనివాస్ మృతికి కారకులైన బ్యాంకు సిబ్బంది పై విచారణ చేసి న్యాయం చేయాలి





## డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 20**

డివిజన్ పరిధిలోని అమ్మపురం గ్రామానికి చెందిన మాచర్ల శ్రీనివాస్ కానుక రిపోర్టర్ గౌడ సంఘం కమిటీ సభ్యులు హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు హనుమకొండ చక్రవర్తి హాస్పిటల్ చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున ఉదయము అకాల మరణం చెందడం జరిగింది. యూనియన్ బ్యాంక్ నిర్లక్ష్యం వల్ల న్యాయం చేయలేదని ఆవేదనతో ఈ నెల 11వ తారీకు తెల్లవారుజామున ఉరేసుకున్న సంఘటన జరిగింది వారి సెల్లుల నుండి మెసేజ్ టైప్ చేసి మరి ఉరేసుకున్న వ్యక్తికి న్యాయం చేయాలని విశ్రాంతి భవనంలో ఈరోజు స్థానిక విలేకరుల సమావేశంలో హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ టీం సభ్యులు కలిసి మాట్లాడుతూ. కొద్దిరోజుల క్రితం యూనియన్ బ్యాంకులో అమౌంట్ వేసిన శ్రీనివాసు ఎక్కువ అమౌంట్ తీసుకెళ్లి తక్కువ ఓచర్ రావడం జరిగిందని అనేకసార్లు తిరిగిన కూడా న్యాయం చేయలేదని బాధతో మనస్థాపనతో అధికారులు ఎవరు పట్టించుకుంటూ లేరని అన్నారు. ఈరోజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐకి పూర్తి వివరాలు చెప్పడం పూర్తి విచారణ చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ తరపున కోరడం జరిగింది. ఎస్ఐ విచారణ చేసి న్యాయం చేస్తామని అన్నారు. యూనియన్ బ్యాంకు పై అధికారులు ఈ విషయంపై స్పందించి విచారణ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ ప్రెసిడెంట్ పల్లెల రమేష్. మండల ప్రెసిడెంట్ కొండ్లె ఉమేష్. జిల్లా కమిటీ సభ్యులు యాకయ్య.వీరస్వామి. చంటి. తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ అధికారుల తీరుతోనే మాచర్ల శ్రీనివాస్ మృతి

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 20**



మండల పరిధిలోని అమ్మాపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం వెలుగులో వచ్చింది. ఎస్సై జి. ఉపేందర్ తెలిపిన వివరాల మే-రకు అమ్మాపురం గ్రామానికి చెందిన మాచర్ల శ్రీనివాస్ తన భూమిని అమ్ముకోగా వచ్చిన డబ్బులలో పది లక్షల రూపాయలు పట్టణ కేంద్రంలోని యూనియన్ బ్యాంకులో డిపాజిట్ చేయగా, ఏడు లక్షల రూపాయలు మాత్రమే డిపాజిట్ అయినవని బ్యాంకు అధికారులు శ్రీనివాస్ కు చెప్పడంతో అందుకు బ్యాంకు అధికారులను శ్రీనివాస్ నిలదీయగా సరైన సమాధానం రాకపోవడంతో, గత అక్టోబర్ నెలలో కొంత అమౌంట్ హనుమకొండ మరియు తొర్రూర్ బ్రాంచ్ వాళ్లు విత్ డ్రా చేశారని ఈ విషయంలో కూడా బ్యాంకు వాళు రెస్పాండ్ కాలేదని బాధతో తీవ్ర మనస్థాపానికి గురై తేదీ 11 -11-2025 తన ఇంట్లో ఉరి వేసుకోని చికిత్స పొందుతూ గురువారం చనిపోయాడని తెలుపుతు మృతుడి తమ్ముడు మాచర్ల ఎల్లయ్య దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై జి ఉపేందర్ తెలిపారు.



## పెద్దమందడిలో చీరల పంపిణీకి హాజరుకానున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

### -ఏపిఎం సక్రు నాయక్

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**

పెద్దమందడి మండలంలోని నాలుగు క్లస్టర్ల పరిధిలో నేడు మహిళా సంఘాల సభ్యురాళ్లకు ఎమ్మెల్యే మేఘారెడ్డి చీరల పంపిణీ చేయనున్నట్లు ఏపీఎం సక్రు నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు మణిగిల్ల క్లస్టర్ రైతు వేదికలో, మధ్యాహ్నం 12 గంటలకు పెద్దమందడి క్లస్టర్, మధ్యాహ్నం రెండు గంటలకు మోజర్ల క్లస్టర్, మధ్యాహ్నం మూడు గంటలకు వెల్టూర్ క్లస్టర్ పరిధిలోగల గ్రామాల సభ్యురాళ్లకు చీరలు పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనం నుంచి ఆయా క్లస్టర్లకు చీరలు పంపినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి హాజరుకానున్నారని అలాగే మండలంలోని ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎస్సై పై ఎస్పీకి ఫిర్యాదు చేసిన రైతు దంపతులు

**వేములపల్లి నవంబర్ 20(ఫోకస్ న్యూస్)**



తన భూమిని అక్రమంగ ఆక్రమించుకుని తమను ఇబ్బందులకు గురించేస్తున్న వ్యక్తులకు ఎస్సై వత్తాసు పలుకుతున్నారని నల్గొండ జిల్లా ఎస్పీకి పిర్యాదు చేసిన సంఘటన మండలం లో చోటు చేసుకుంది.వరాల్లోకి వెళితే వేములపల్లి మండల పరిధిలోని బుగ్గబ్బాయి గూడెం గ్రామానికి చెందిన బొంగర్ల సైదమ్మ భర్త మల్లేష్(ఎస్సి మాదిగ) అయినటువంటి వారు గ్రామంలోని సర్వే నెం.9,10,11లోని భూమిని అనాదిగ సేద్యం చేసుకుంటున్నామని ఎప్పటిలాగానే ఈ సంవత్సరం కూడా పొలం సేద్యం చేసుకుంటున్న క్రమంలో గ్రామానికి చెందిన నంద్యాల సరిత,వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి,మహిపాల్ రెడ్డి అట్టి పొలం మాది అని మమ్ములను భయబ్రాంతులకు గురి చేయగా వేములపల్లి మండల ఎస్ఐ డి.వెంకటేశ్వర్లుకు పిర్యాదు చేయగా వారు పిర్యాదు ను పట్టించుకోకుండా పిర్యాదు చేసిన నాపైనే పలు మార్లు కేసులు పెట్టి రౌడీ సీట్ ఓపెన్ చేస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారని వాపోయారు.మేము నాటిన పొలం కోత దశకు రావడంతో పంటను కోసుకుని ఇంటికి తీసుకువచ్చే క్రమంలో పోలీస్ వారకు సదరు వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు నాయొక్క పంటను తీసుకువచ్చి స్థానిక పోలీస్ స్టేషన్ లో పెట్టారని.ఇలా అయితే మా దంపతులము ఇద్దరమూ ఆత్మ హత్య చేసుకుని చనిపోయే పరిస్థియితీ వచ్చింది అని వాపోయారు.సివిల్ కేసులో ఇన్వాల్ అయి మమ్ములను ఇబ్బంది పెడుతున్న సదరు ఎస్ఐ పై చర్యలు తీసుకోవలని ఎస్పీ కి పిర్యాదు చేసినట్టు వారు తెలిపారు.

# హిందూసమాజాన్ని వేదనకు గురి చేసిన రాజమౌళి

### క్షమాపణలు చెప్పకుంటే సినిమాలు ఆపేస్తాం

### విశ్వహిందూ పరిషత్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్

**హైదరాబాద్,నవంబర్ 20( నేటి ఫోకస్ న్యూస్):** హనుమంతుడుపై టాలీవుడ్ సినీ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పకపోతే.. కచ్చితంగా ఆయన సినిమాలు ఆపేస్తాం అంటూ విశ్వహిందూ పరిషత్ హెచ్చరించింది. తండ్రి మనోభావాలను సైతం కించపరుస్తూ మాట్లాడారని విశ్వహిందూ పరిషత్ తెలుగు రాష్ట్రాల క్షేత్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాముడు, కృష్ణుడు, హనుమంతుడు దేవుళ్లుగా కనిపించలేదా? అని ప్రశ్నించారు. హిందూ సమాజం చూస్తూ ఊరుకోదని దర్శకుడు రాజమౌళిని రవికుమార్ హెచ్చరించారు. రాజమౌళి వ్యాఖ్యలు హిందూ సమాజాన్ని తీవ్ర వేదనకు గురిచేశాయని పేర్కొన్నారు. 'ప్రముఖ దర్శకుడు రాజమౌళి గారు హిందూ సమాజం ముందు గల్లీ స్థాయి వ్యక్తిగా దిగజారిపోయారు. హనుమంతుడికి, మీ క్లిప్స్ రిలీజ్ అవకపోవడానికి సంబంధం ఏంటి?. కృష్ణుడు నీ దృష్టిలో జగద్గురువు కాదు. రాముడు, కృష్ణుడి, హనుమంతుడిపై మీరు చేసిన విమర్శలను విశ్వహిందూ పరిషత్ ఖండిస్తుంది. మీ వ్యాఖ్యలను ధర్మ ద్రోహంగా భావి స్తాం. అంజనేయ స్వామిని నిందించడం మీకు ఫ్యాషన్‌గా మారింది. మదం, గర్వంతో మాట్లాడిన ప్రేలాపనలుగా భావి స్తాం.మీ తండ్రిని కూడా బాధించేలా మాట్లాడావు. మీ ప్రచా రాలకు, మీ క్లిప్స్ కి హనుమంతుడికి సంబంధం ఏమిటి. కాసు ల గర్వంతో మాట్లాడితే విశ్వహిందూ పరిషత్ క్షమించదు. బేష రతుగా హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పు. దైవాన్ని అప హాస్యం చేసేలా మీ సినిమాల్లో ఉంటే.. విశ్వహిందూ పరిషత్ ఆ సినిమాలుఆపేస్తుంది' అని సత్య రవికుమార్ వార్నింగ్ ఇచ్చారు.

# దేవుళ్ల పేరుతో సినిమాలు తీస్తావ్

### నమ్మకం లేదంటావా రాజమౌళి

### మండిపడ్డ ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్,నవంబర్ 20( నేటి ఫోకస్ న్యూస్):** రాజమౌళి ప్రతి సినిమాను హిందూ సమాజం బహిష్కరించాలని ఎమ్మెల్యే రాజాసింగ్ పిలుపునిచ్చారు. ఇటీవల ఓ ఈవెంట్‌లో భాగంగా రాజమౌళి చేసిన వ్యాఖ్యలపై తాజాగా రాజాసింగ్ స్పందించారు. ప్రస్తుతం డైరెక్టర్ రాజమౌళికి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోందన్నారు.. తన అమ్మానాన్నలకు హనుమంతుడిపై విశ్వాసం ఉంది కానీ.. తనకు లేదని రాజమౌళి అన్న మాటలను రాజాసింగ్ గుర్తు చేశారు. నీకు విశ్వాసం లేదు కానీ.. అదే ధర్మం, దేవుళ్లపై సినిమాలు చేసి.. రూ. కోట్లల్లో సంపాధించుకున్నావు కదా..? అని ప్రశ్నించారు. అసలు నీ ప్లాన్ ఏంది..? ఇప్పుడు వారణాసి పేరుతో మహేష్‌బాబును పెట్టి మరో సినిమా తీస్తున్నావ్.. ఈ మూవీ ప్రమోషన్‌లో భాగంగా ఈ వ్యాఖ్యలు చేశావా? అని నిలదీశారు. లేదా నువ్వు నిజంగానే నాస్తికుడివా..? ఓ సారి డిక్లెర్ చేయ్యాలని డిమాండ్ చేశారు. అసలు నీ తప్పేం లేదు.. అసలు తప్పు హిందులదే అన్నారు. నీలాంటి నీచ్చపు డైరెక్టర్లను హిందువులు కనుగొనలేక పోతున్నారన్నారు. ధర్మం పట్ల, హిందూ దేవుళ్ల పట్ల నమ్మకం లేని రాజమౌళి సినిమాలు హిందువులు ఎందుకు చూడాలని రాజాసింగ్ నిలదీశారు. 'బాహుబలి సినిమా తీశావు.. ప్రభాస్‌తో శివలింగాన్ని ఎత్తించావు.. కోట్ల రూపాయలు సంపాధించుకున్నావు.. మళ్లీ మా హిందు దేవుళ్లపై నమ్మకం లేదని చెబుతున్నావు. రాజమౌళికి ఇది కొత్తేం కాదు.. భగవాన్ శ్రీకృష్ణుడికి చెందిన 16 వేల మంది దాసులను, లవర్స్ అంటూ హేళన చేశాడు. నాకు రాముడిపైన ఇష్టం లేదు.. రాముడి స్టోరీ బోరింగ్ స్టోరీ అని గతంలో ట్వీట్ చేశాడు. ఇప్పుడు హనుమంతుడిపైన కామెంట్స్ చేశాడు.. హిందువులకు ఓ సూచన.. ఇలాంటి డైరెక్టర్లపై కంప్లేంట్ ఇవ్వండి. ఇలాంటి వ్యక్తులను జైల్లో వేస్తేనే హిందూ దేవుళ్లపై కామెంట్స్ చేస్తే ఏం జరుగుతుందో తెలుస్తుంది. ఇలాంటి పనికిరాని డైరెక్టర్ సినిమాలు చూడొద్దు.. మనం ఇలాంటి వ్యక్తులు తీసిన సినిమాలు చూస్తాం.. వాళ్లు వందలు వేల రూపాయలు సంపాధించుకుంటారు.

# జిల్లా మహాసభల జయప్రదం చేయండి

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్




**తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు నవంబర్ 20**

కార్మిక హక్కుల పరిరక్షణే ధ్యేయంగా సమరశీలమైన ఉద్యమాలు నిర్వహిస్తున్న సీఐటీయూ జిల్లా 4వ మహాసభలు ఈనెల 28, 29 తేదీల్లో మరిపెడలో జరుగనున్నాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. గురువారం తొర్రూర్ సీఐటీయూ జనరల్ బాడీ సమావేశం పల్లెల వెంకటేష్‌అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మరిన్ని లాభాలు పెంచేందుకు 29 కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని విమర్శించారు. లేబర్ కోడ్ ల అమలుకు దొడ్డి దారిన శ్రమ శక్తి నీతి, 2025 పేరుతో నూతన కార్మిక విధానం తెచ్చిందని విమర్శించారు. రాజ్యాంగంలోని సామాజిక న్యాయం, సమానత్వం, శ్రమకు తగిన గౌరవం లాంటి అంశాలకు విరుద్ధంగా నూతన కార్మిక విధానాన్ని ప్రకటించిందని విమర్శించారు. భవన నిర్మాణ రంగ కార్మికులకు చట్టాలు అమలు కావడం లేదని, రవాణా రంగ కార్మికులకు నిర్దిష్ట పనిగంటలు లేకుండా పోయాయని, హమాలీ, క్వారీ , స్ట్రీట్ వెండర్స్, ఇతర అసంఘటిత కార్మికుల సంక్షేమానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు. నూతన కార్మిక విధానం ప్రకారం నాలుగు లేబర్ కోడ్ లు అమలుచేసి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే కుట్ర దాగి ఉందని తెలిపారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఐకెపి వివోఏ, గ్రామ పంచాయితీ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, మండల కన్వీనర్ జమ్ముల శ్రీను, నాయకులు బొల్లం అశోక్, కొమ్మనబోయిన యాకయ్య, ఇసం పెల్లి యాకన్న, నాగయ్య, ఎడ్ల ధర్మయ్య మంగళపల్లి నాగరాజు, పందుల మహేష్, పెద్ద వంగర మండల కన్వీనర్ వీరన్న కుమిడి రవి, శారద రజిత భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# బిల్లా శివాని రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా టీ-షర్టుల పంపిణీ




### ప్రభుత్వ విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యం

### ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి నవంబర్ 20, 2025**

రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో నేటి బాలలు, రేపటి పౌరులను ప్రోత్సహించే ఉద్దేశంతో బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఒక గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించింది. ట్రస్ట్ చైర్మన్ మరియు మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి సుమారు 15,000 విలువైన క్రీడా టీ-షర్టులను పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు స్వయంగా అందజేశారు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించడం మరియు వారి అభివృద్ధికి పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి, ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించి, తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిల్లా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ, పిల్లలంటే తనకు చాలా ఇష్టమని తెలిపారు. "ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మి న్న." అని తెలియజేస్తూ,నేటి బాలలు రేపటి పౌరు లు"లిగా మంచి పౌరులుగా ఎదగాలని ఆకాం క్షించారు. భవిష్యత్తులో కూడా బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్ర మంలో పాల్గొన్న పాఠశాల ప్రధానో పాధ్యాయులు కృష్ణ మూర్తి, ఇన్చార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రవీణ్ రెడ్డి మరియు కొమ్ము శ్రీనివాస్ పాల్గొన్నారు అలాగే, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు, నయీమ్, బొమ్మెర కళ్యా ణ్ గౌడ్, మచ్చ రమేష్, అప్రోజు, గారె బిక్షపతి తదితరులు కూడా పాల్గొని, ట్రస్ట్ కార్యక్రమానికి మద్దతు తెలిపారు

